క్లుప్తంగా

నేడు జడేరులో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

గంగవరం: మండలంలోని జడేరు గ్రామంలో శనివారం ఉదయం 10గంటలకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఏపీఎం జేమ్స్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(బాబు) పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ ఇన్‌చార్జి రఘునాథ్, కన్వీనర్ అప్పలరాజు కోరారు.

19న ఎమ్మెల్యే పర్యటన

కొయ్యూరు: మండల కేంద్రంలో ఈనెల 19న నిర్వహించనున్న వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొంటారని ఎంపీడీవో లాలం సీతయ్య చెప్పారు. ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు ఇతర నేతలు పాల్గొంటారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వలంటీర్లు పాల్గొవాలని ఆయన కోరారు.

నేడు పాడేరు ఎమ్మెల్యే పర్యటన

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో పాడేరు ఎమ్మెల్యే, అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం పర్యటించనున్నట్టు జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య చెప్పారు.స్థానిక అంబేడ్కర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేయనున్నట్టు పేర్కొన్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

గంగవరం: మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో భేటీ బచావో–భేటీ పడావో కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్.లక్ష్మీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనేక అనర్థాలున్నాయన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, కఠిన శిక్ష తప్పదన్నారు. బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 100, 1098 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందజేయాలన్నారు. హెచ్‌ఎం ఝాన్సీహేన్సన్, సూపర్‌వైజర్ సత్యవతి, మహిళ సంరక్షణ కార్యదర్శులు , గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలో సందడిగా ఫేర్‌వెల్



సందడి చేస్తున్న విద్యార్థులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాలలో గురువారం రాత్రి ఫేర్‌వెల్ పార్టీ సందడిగా జరిగింది. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 59 మందికి 9వ తరగతి విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి శుభాకాంక్షలు తెలిపి, స్నేహభావాన్ని పంచుకొన్నారు. రాజవొమ్మంగి ఏకలవ్య పాఠశాలలోనే రాజవొమ్మంగి, అడ్డతీగల ఏకలవ్య పాఠశాలలు కలిసి ఉండడటంతో రెండు పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. ప్రిన్సిపాళ్లు కృష్ణారావు, ఫణి కుమార్, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ



హోమంలో పాల్గొన్న భక్తులు

వై.రామవరం: మండలంలోని వెదురునగరం లోని శివసాయి భువనేశ్వరి ఆశ్రమ ఆలయంలో కిరాత వారాహి సమేత అష్టభైరవ సాధన మందిరం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆశ్రమ నిర్వాహకులు సాయిరామ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, శాంతి హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. భారీ అన్నసమారాధన జరిగింది.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



ఇందుకూరుపేటలో వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



మారేడుమిల్లిలో ఆసరా చెక్కును డ్వాక్రా సంఘ మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

- రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు
- పండగలా వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ
- తరలివచ్చిన మహిళలు

దేవీపట్నం: అభివృద్ధి సంక్షేమ తమ ప్రభుత్వ ధ్యేయమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి , ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌లు తెలిపారు. శుక్రవారం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జడ్పి పాఠశాల ఆవరణలో నిర్వహించిన నాలుగవ విడత ఆసరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన , సాధికారతే జగనన్న ప్రభుత్వం ధ్యేయం అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. 2019 ఎన్నికల ముందు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నాల్గవ విడతల్లో డ్వాక్రా రుణమాఫీ చేశారన్నారు. దేవీపట్నం మండలంలో ఆసరా ద్వారా రూ.5కోట్లు నేరుగా మహిళల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. నియోజకవర్గంలో దాదాపు రూ. 90 కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చేయూత పథకం ద్వారా రూ. 10 కోట్లు ప్రభుత్వం అందించిందన్నారు.టీడీపీ పాలనలో గిరిజన సంక్షేమానిన గాలికొదిలేశారని, గిరిజనులగురించి పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏజెన్సీలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి , సంక్షేమం అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.దేవీపట్నం మండలంలో వివిధ సంక్షేమ పథకాలు కోసం రూ. 135 కోట్లు నేరుగా లబ్ధిదారులకు జమ అయినట్టు స్పష్టం చేశారు.. పోడుభూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలిచ్చిన ఘనత సీఎం జగనన్నకే సొంతమన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘ మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, జడ్పిటీసీ శిరసం సత్యవేణి, కందుల బాబ్జి, కట్టా సత్యనారాయణ, గారపాటి మురళీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,తహసీల్దార్ చలపతి రావు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట

మారేడుమిల్లి : మహిళాల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంతి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహించిన నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రరమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు పాల్గొన్నారు. నాలుగో విడతగా రూ. 57, 22,187 చెక్కును డ్వాక్రా మహిళాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారేడుమిల్లి మండలంలో నాలుగు విడతల్లో 2,487 సభ్యులకు గాను రూ.2.30కోట్లు ప్రభుత్వం అందజేసిందన్నారు. నాలుగున్నర ఏళ్లలో వివిధ సంక్షేమ పథకాలు కింద మండలానికి సుమారురూ.95 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఒకొక్క లబ్ధిదారునికి రూ.50 వేల నుంచి రెండు లక్షలు రుపాయలు వరకు లబ్ధి చేకూరిందన్నారు.. ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పథకాలు ఇస్తే ప్రజలు సోమరుపోతులవుతారని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అమ్మకు వందనం, స్త్రీశక్తి అంటూ బూటకపు హామీలను ఇస్తానంటూ ప్రకటిస్తున్నాడని, మాటాలను నమ్మవద్దని తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళాలతో కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్వో వెంకట రమణరావు, ఎంపీడీవో వీరాకిషోర్, ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, కో–ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు. సర్పంచ్ కొండా జాకబ్, వైస్ సర్పంచ్ బి.వీరబాబు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి బి. గంగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబి), ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, నాయకులు వెంకట్రావు, శ్రీనివాసురెడ్డి, నారాయణరావు, విక్టర్ బాబు, అనిదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



మందులు అందజేస్తున్న సర్పంచ్ బొజ్జయ్య



వీఆర్ పురంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ సత్తిబాబు

రంపచోడవరం: మండల పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయం–2 పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం వంటిదని, శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ కన్వీనర్‌లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని రాజుపేట గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో గ్రామాల్లో మెరుగైన వైద్యం అందుతున్నారు. జనరల్ సర్జన్ డాక్టర్ మహేష్ , గైనకలాజిస్ట్ డాక్టర్ స్వాతి, కంటి వైద్య నిపుణులు పార్వతీ, డాక్టర్లు సూర్యప్రకాష్, రోజారమణిలు హాజరైన వారికి వైద్య సేవలందించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ కమిషన్ సభ్యుడు బాలు, సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ రాము, రేఖపల్లి పీహెచ్‌సీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, హరీష్ పాల్గొన్నారు.

నేడు గ్రామ వలంటీర్లకు పురస్కారాలు





సేవా రత్నకు ఎంపికైన కౌసల్య, సింహాచలం

గూడెంకొత్తవీధి: మండలంలో 296 మంది గ్రామ వలంటీర్లకు పురస్కారాలు లభించినట్టు ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. వీరిలో సేవారత్నకు–5, సేవా మిత్ర– 291 మందికి అందజేయనున్నట్టు చెప్పారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అవార్డులు, పురస్కారాలు అందిస్తారన్నారు.

కొయ్యూరు: ప్రజలకు సేవలందించడంలో ఇద్దరు వలంటీర్లు సేవ వజ్రకు శరభన్నపాలెం–2 క్లస్టర్‌కు చెందిన శెట్టి కౌసల్య, రేవళ్లకు చెందిన సాలేబు సింహాచలంలు ఎంపికయ్యారు. వారిని ఎంపీడీవో సీతయ్య, ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ నూకరాజు తదితరులు అభినందించారు. దీంతో పాటు సేవ రత్నలుగా శరభన్నపాలెం–2కు చెందిన రాజశేఖర్, బంగాంపేట–2కు చెందిన శ్రీదేవి, రేవళ్లకు చెందిన చీడికమ్మ, ఆడాకులకు చెందిన శిరీషా, శరభన్నపాలెంకు చెందిన ప్రసాద్‌లు ఎంపికయ్యారు. వారందరికీ ఈ నెల 19న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా సన్మానించనున్నట్టు ఎంపీడీవో సీతయ్య చెప్పారు.

కార్మిక చట్టాలను పరిరక్షించాలి



ముంచంగిపుట్టులో ఆందోళన చేస్తున్న సీఐటీయూ నేతలు, కార్మికులు

ముంచంగిపుట్టు/గూడెం కొత్తవీధి/చింతూరు/గంగవరం/వీఆర్ పురం : బీజేపీ చేపడుతున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లాలోని ముంచంగిపుట్టు, గూడెం కొత్తవీధి, చింతూరు, గంగవరం, వీఆర్ పురం మండలాల్లో సీఐటీయూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. కార్మిక, రైతు చట్టాలను పరిరక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న లేబర్‌కోడ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. నాయకులు శంకరరావు, సత్యనారాయణ, లక్ష్మణ్, సంజీవ్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహాల రిజిస్ట్రేషన్ వేగవంతం



రాజేంద్రపాలెం సచివాలయంలో గృహాల రిజిస్ట్రేషన్‌కు వచ్చిన లబ్ధిదారులు

కొయ్యూరు: మండలంలో గృహాల రిజిస్ట్రేషన్ నమోదు వేగంగా జరుగుతుంది. సర్వర్ సమస్య కారణంగా కొన్ని సార్లు ఇబ్బందులు పడుతోన్నా తరువాత వాటిని ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.బూదరాళ్ల, యూ.చీడిపాలెం, ఎం.భీమవరం తదితర మారుమూల పంచాయతీల్లోనూ నమోదు జరుగుతుంది.కొందరు కార్యదర్శులు రాత్రిళ్లు సమయంలో సర్వర్ సమస్య లేకపోవడంతో ఆ సమయంలో కూడా నమోదు చేస్తున్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన

కోటవురట్ల: డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎరువుల వినియోగంతో ఖర్చు తగ్గుతుందని ఏపీఎంఐపీ పీడీ జి.వి.లక్ష్మి తెలిపారు. తంగేడు గ్రామంలో శుక్రవారం డ్రిప్ ఇరిగేషన్‌లో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రిప్ పద్ధతిలో ఎరువులు వృధా కాకుండా నేరుగా మొక్కకు అందుతుందన్నారు. తద్వారా ఎరువుల ఖర్చు తగ్గడమే కాకుండా మొక్క ఎదుగుదల బాగుంటుందన్నారు.

దీని వల్ల రైతుకు సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ పరికరాలను రాయితీపై అందిస్తున్నారని, చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరుప్రోలు శివకుమార్, సిగ్నెట్ డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ సిబ్బంది, ఏపీఎంఐపీ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

హుకుంపేట: మండలంలోని పాతకోట పంచాయతీ కేంద్రంతో పాటు పాలెం, సోడ గ్రామాల్లో అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం శుక్రవారం పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా పాతకోటలో కళావేదికను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



కంద్రుం సచివాయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో చంద్రరావు

డుంబ్రిగుడ: మండలంలోని కంద్రుం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో చంద్రరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి అంకిత భావంతో పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలు, పింఛన్ల పంపిణీ అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం స్థానిక పాఠశాలను తనిఖీ చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



విజేతగా నిలిచిన వేగితోట జట్టు

చింతూరు: మండలంలోని నర్సింగోపేటలో 30 రోజుల పాటు నిర్వహించిన వినోద్‌కుమార్, శంకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో చింతూరు మండలం వేగితోట జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో వేగితోట, కూనవరం మండలం తాళ్లగొమ్ము జట్లు తలపడ్డాయి. విజేత వేగితోట జట్టుకు నగదు బహుమతితో పాటు కప్‌ను అందజేశారు. జట్టులో కెప్టెన్ రమేష్, శేఖర్, రామకృష్ణ, రాజ్ కుమార్, రాజశేఖర్, వినోద్ ప్రతిభ కనబరిచారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు

రాజవొమ్మంగి: మండలంలోని పలు ఆలయాల్లో రథసప్తమి పూజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కళకళలాడాయి. గ్రామాల్లో భక్తులు తెల్లవారు జామున నదీ జలాల్లో పుణ్యస్నానాలు ఆచరించి, ఆలయాలకు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు ఏరువాక సందర్భంగా వ్యవసాయ పనులు మొదలు పెట్టారు.

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

అనంతగిరి: మండలంలోని బొర్రాగుహలను ఆనుకుని ఉన్న అటవీ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించొద్దని జెడ్పీటీసీ గంగరాజు చెప్పారు. పెద్దూరులో ఆయన సందర్శించి, ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించుకోవాలన్నారు. సర్పంచ్ మోస్య, నాగులు తదితరులు పాల్గొన్నారు.

60 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేయించుకుంటున్న రోగులు

గూడెంకొత్తవీధి: మండలంలోని లక్కవరపేట పంచాయతీ కేంద్రంలో శుక్రవారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జరిగింది. పలు పంచాయతీల్లోని గ్రామాల నుంచి సుమారు 60 మందికి పైగా రోగులు అవసరమైన కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ వీరేంద్రప్రసాద్ కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.

రైతులకు అవగాహన



మాట్లాడుతున్న ఎంపీపీ గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి: రైతులు సంఘటితంగా ఏర్పడితేనే పండిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందని స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. టాటా ట్రస్ట్, విజయవాహిని చారిటబుల్ నేతృత్వంలో జరిగిన రైతు అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి హాజరైన మండలంలోని డి.మల్లవరం, చినరెల్లంగిపాడు, కిర్రాబు, చికిలింత, కొండపల్లి, గింజర్తి, కింద్ర గ్రామాల నుంచి వచ్చిన గిరిజన రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గిరిజన రైతులను చైతన్య వంతులుగా చేసేందుకు, వారికి అండగా నిలచేందుకు టాటా ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎంపీడీఓ యాదగిరీశ్వరావు అన్నారు. టాటాట్రస్ట్ టీం లీడర్ వాసు మాట్లాడుతు ప్రస్తుతం సంస్థ ఆధ్వర్యంలోని పది గ్రామాల్లో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ గ్రూపులు (ఎఫ్‌డీజీ) పనిచేస్తున్నాయన్నారు. రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తునఅనమన్నారు. వీరబాబు, రైతులు పాల్గొన్నారు.

స్పందన అర్జీతో డ్రైనేజీ నిర్మాణం



డ్రైనేజీ నిర్మాణ పనులు

పెదబయలు: మండలంలోని సీతగుంట పంచాయతీ పెదబయలు ఐటీడీఏ రెంటల్ హౌసింగ్ కాలనీకి ఆనుకుని ఉన్న గ్రంథాలయం వీధి, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపు నీరు చేరుతుందని గ్రామానికి చెందిన వెచ్చంగి హరిచంద్రుడు, పాఠశాల ఉపాధ్యాయులు పాడేరు ఐటీడీఏలో ఇటీవల జరిగిన స్పందనకు ఫిర్యాదు చేయడంతో స్థానిక మండల పరిషత్ అధికారులు ఆధ్వర్యంలో నిర్మాణం పనులకు చేపట్టారు. పంచాయతీరాజ్ ఇంజినీర్ కార్యాలయం నుంచి సీ–కాలనీ మీదుగా డ్రైనేజీని కలిపేలా జేసీబీతో మురుగుకాలువ పనులకు స్థానిక పంచాయతీ విస్తరణాధికారి నర్సింగరావు పనులు చేయించారు. పాతకాలువ కొంతవరకు ఉన్న పూడిక తీయకపోవడంతో మూసుకుపోయింది. మురుగుకాలువ నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా ఉండేందుకు గాను రెండు చోట్ల సీసీ రోడ్డును బ్రేక్ చేసి కల్వర్టులు నిర్మిస్తామన్నారు. త్వరలో కల్వర్టులు నిర్మిస్తే నీరు నిల్వ లేకుండా పోతుందన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



హుకుంపేటలో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అరక అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యలింగం, ఎంపీపీ రాజుబాబు

హుకుంపేట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం చెప్పారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, సీఎం జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని గ్రామస్తులకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ కూడా రాజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్‌లు సమిడ వెంకటపూర్ణిమ, కాకరి బొంజుబాబు, సాంబ, ఎంపీటీసీ సభ్యులు గంజాయి సుశీల, కిలగడ సింహాచలం, నాగలక్ష్మి, కొండమ్మ, నాయకులు చిన్నబ్బి, సదాశివరాజు, మురళి, సింహాచలం, అనిల్, సాంబ, వెంకట్ పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం నేత సుమన్ మృతికి సంతాపం



సుమన్(ఫైల్)

సాక్షి,పాడేరు: గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆదివాసీ జీఎస్‌యూ నేత బూడిదే సుమన్(28)అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందారు. రెండు కిడ్నీలు చెడిపోవడంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో డయాలిసిస్ పొందుతున్నారు. గిరిజన విద్యార్థి నాయకుడిగా పేరొందిన సుమన్ మృతితో పాడేరులో విషాదచాయలు అలముకున్నాయి.ఆయన మృతదేహానికి ఆదివాసీ జేఏసీ, పలు గిరిజన విద్యార్థి, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నేతలు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాడేరు పురవీధుల్లో సుమన్ మృతదేహంతో శాంతి ర్యాలీ నిర్వహించారు. పెదబయలు మండలం బొంగరం పంచాయతీ వంచుర్లలోని స్వగ్రామానికి తరలించారు. శనివారం అంత్యక్రియలకు గిరిజన ప్రజాసంఘాలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

ఘనంగా దేవతమ్మ పండగ



సారె ఊరేగింపులో భక్తులు

మునగపాక : నాగులాపల్లిలో శుక్రవారం మళ్ల కుటుంబ సభ్యుల దేవతమ్మ పండగ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి దేవతమ్మను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సేవ గరిడీలు, మేల తాళాలు, కేరళకు చెందిన డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.